క్లుప్తంగా

వరినారుకు ఊపిరి పోసిన వర్షాలు


ఏపుగా పెరిగిన వరి నారు

మాడుగు రూరల్: మండలంలో మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు వరినారు మడులకు మేలు చేశాయి. వరినారు వేసిన తర్వాత వర్షాలు కురవకపోవడంతో మెట్ట భూముల్లో వేసిన నారు ఎండిపోయింది. ఈ మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలు కొంతమేర ఊపిరిపోశాయి. బుధవారం మధ్యాహ్నం మండలంలో భారీ వర్షం కురిసింది. ఈ వర్షం చెరకుతో పాటు కాయగూరల పంటలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని రైతులు తెలిపారు.

అధిక జనాభాతో అనర్థాలు


మాడుగులలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మాడుగుల రూరల్: అధిక జనాభా వల్ల ఎన్నో అనర్థాలు చోటు చేసుకుంటాయని కేజే పురం పీహెచ్‌సీ ప్రధాన వైద్యాధికారి ఎల్.శివప్రసాదు పాత్రుడు తెలిపారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా బుధవారం మాడుగులలో వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ శస్త్ర చికిత్సల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి కె.లీలాప్రసాదు, ఎంపీహెచ్‌ఈవో పి.రామారావు, ఆరోగ్య పర్యవేక్షకులు హేమమాలిని, వెంకటరావు, సహాయకులు శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది, ఆరోగ్య, ఆశ కార్యకర్తలు, పాల్గొన్నారు.

నీమాస్త్రంపై అవగాహన


అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ శాఖ అధికారుల బృందం

రోలుగుంట: నీమాస్త్రంతో నారుమడులు ఆరోగ్యంగా ఉంటాయని ప్రకృతి వ్యవసాయ బృందం మాస్టర్ ట్రైనీ దేవి తెలిపారు. కొవ్వూరు లో బుధవారం రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నీమాస్త్రం తయారీ గురించి వివరించారు. ఎకరాకు 200 లీటర్ల నీమాస్త్రం పిచికారీ చేయడం వల్ల తెగుళ్ల నివారణతో పాటు నారుమడులు ఏపుగా ఎదిగి ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మోదినాయుడు, సాంబశివరావు, సాయి, సుజాత తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సాయి మందిరం వార్షికోత్సవం


బాబాకు పూజలు చేస్తున్న భక్తులు

ఎస్.రాయవరం : వేమగిరి గ్రామంలో షిరిడీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల సహకారంతో బాబా ఆలయ 16 వ వార్షికోత్సవం నిర్వహించి బాబాకు పూజలు చేశారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. సాయంత్రం బాబా ఉత్సవ మూర్తులను గ్రామంలో ఊరేగింపు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మాజీ సర్పంచ్ కాళహస్తి, రంగారావు పాల్గొన్నారు.

వైభవంగా పైడితల్లి అమ్మవారి పండగ

అనకాపల్లిటౌన్: గ్రేటర్ విశాఖ విలీన గ్రామమైన కొండకొప్పాక గ్రామంలో పైడితల్లి అమ్మవారి పండగ బుధవారం నేత్రపర్వంగా జరిగింది. ఉదయం నుంచి అమ్మవారి ఆలయానికి భక్తులు బారులు తీరారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు పీలాను సంప్రదాయబద్ధంగా సత్కరించారు.

అందరికీ మేలు సీఎం జగన్ లక్ష్యం


చోడవరం సచివాలయంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


కాశీపురంలో ధ్రువీకరణ పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం


లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎంపీపీ సుర్ల రాజేశ్వరి


లింగంపేటలో సర్టిఫికెట్లు అందజేస్తున్న నాయకులు


జి.కోడూరులో ధ్రువీకరణపత్రాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ సత్యనారాయణ


యం.బి.పట్నంలో సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు


తురకలపూడిలో లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న జెడ్పీటీసీ,తహసీల్దార్


ఎం. కోడూరులో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న సర్పంచ్ సంజీవిరావు


కన్నంపేటలో ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న వైస్‌ఎంపీపీ రమణ

చోడవరం: ప్రజలందరికీ మేలు జరగాలని, ప్రభుత్వ సేవలు పూర్తిస్థాయిలో అందించాలన్న లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపట్టారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. చోడవరం పట్టణంలో సచివాలయం -5, దుడ్డుపాలెం సచివాలయాల్లో బుధవారం జరిగిన జగనన్న సురక్ష గ్రామసభల్లో ధర్మశ్రీ పాల్గొన్నారు. ముద్దుర్తి సభలో 310 మందికి, సచివాలయ -5 పరిధిలో 572 మందికి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మశ్రీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలనే ఏకైక ఆశయంతో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గతంలో ఎటువంటి సర్టిఫికెట్లు కావాలన్నా కార్యాలయాల చుట్టూ తిరిగి ప్రజలు చాలా ఇబ్బందులు పడేవారని, ఇప్పుడు ఆ విధంగా ఇబ్బందులు పడకుండా జగనన్న సురక్ష కార్యక్రమంతో పరిష్కరిస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాడిగ కాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్యారావు, తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో చైతన్య, మండలపరిషత్ సూపరింటెండెంట్ అమ్మాజీ, సర్పంచ్‌లు కూర్మదాసు మాలిబాబు, బండి నూకాలమ్మ, ఉప సర్పంచ్ వుల్లేటి వెంకటరావు, వైస్ ఎంపీపీ బైన కుమారి ఈశ్వరరావు, ఎంపీటీసీల ఫ్లోర్ లీడర్ పల్లా సంతోషి రమణ, వైఎస్సార్‌సీపీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఓరుగంటి నెహ్రూ, పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి సత్య, ప్రధాన కార్యదర్శి పందిరి శ్రీనువాసరావు, మండల యూత్ అధ్యక్షుడు వుల్లేటి వెంకటేష్, ఏఎంసీ కన్వీనర్ పతివాడ అప్పారావు, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల రమేష్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు దొడ్డి వెంకటరావు, జిల్లా ప్రతినిధి పల్లా నర్సింగరావు, పాల్గొన్నారు.

కె.కోటపాడు : అర్హత గల ప్రతీ కుటుంబానికి మేలు కలిగేలా పాలన అందించడమే సీఎం జగన్ లక్ష్యమని ఎంపీపీ రెడ్డి జగన్‌మోహన్ అన్నారు. మండలంలోని కింతాడ, కె.సంతపాలెం గ్రామాల్లో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కింతాడలో 182, కె.సంతపాలెంలో 128 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. పథకాలు మంజూరు కానివారికి జగనన్న సురక్ష కార్యక్రమంలో మేలు జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేకాధికారి నాగలక్ష్మి, ఎంపీడీవో శచీదేవి, తహసీల్దార్ జె.రమేష్‌బాబు, ఈవోఆర్డీ ప్రసాద్, డీటీ రమేష్, మండల సచివాలయాల కన్వీనర్ ఏటుకూరి రాజేష్, సర్పంచ్‌లు బండారు ఈశ్వరమ్మ, చల్లా మంగ, ఉప సర్పంచ్ బండారు ముత్యాల నాయుడు, పంచాయతీ కార్యదర్శి అనురాధ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

దేవరాపల్లి: అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడమే జగనన్న సురక్ష లక్ష్యమని స్థానిక ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. కాశీపురం, నాగయ్యపేటలలో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. కాశీపురంలో ఎంపీపీ, జెడ్పీటీసీ మాట్లాడుతూ అర్హత ఉండి ఇంకా పథకాలందని వారికి సంక్షేమ పథకాలు మంజూరుతో పాటు,ధ్రువీకరణ పత్రాలను అందించడం సీఎం జగన్ పారదర్శక పాలనకు నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా 475 మందికి ధ్రువీకరణపత్రాలను వారు అందజేశారు. నాగయ్యపేటలో తహసీల్దార్ ఎం.లక్ష్మి 404 మందికి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కాశీపురంలో జరిగిన కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వి.రవీంద్రనాథ్, ఎంపీడీవో సీహెచ్. సుబ్బలక్ష్మి, ఇన్‌చార్జ్ ఈవోపీఆర్డీ జి. సంతోషి నళిని, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ కె.వి.రమణ, బండారు దేముడునాయుడు, దాసరి మంగునాయుడు, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్ దాసరి గోపి, చలుమూరి చంద్రమోహన్, నాగయ్యపేటలో స్థానిక సర్పంచ్ కర్రి వుష్ప, వంటాకు శ్రీను, తుమటపు శంభునాయుడు పాల్గొన్నారు.

నర్సీపట్నం: సర్టిఫికెట్లు, సంక్షేమ పథకాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా జగనన్న సురక్ష కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్టు ఎంపీపీ సుర్ల రాజేశ్వరి తెలిపారు. బుధవారం మండలంలో గబ్బాడ పంచాయతీలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ద్వారా 811 సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న సురక్షతోసమస్యలు పరిష్కారమవుతున్నట్టు తెలిపారు. ఎంపీడీవో జయమాధవి, మండల సచివాలయ కన్వీనర్ శానపతివెంకటరత్నం, ఎంపీటీసీ తాతామ్మ, మాజీ సర్పంచ్‌లు భవాని, పోతురాజునాయుడు, వైఎస్సార్‌సీపీ నాయకులు సన్నిబాబు, వెంకునాయుడు పాల్గొన్నారు.

1200 మందికి సర్టిఫికెట్ల పంపిణీ

మున్సిపాలిటీ ఒకటవ సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ కె.కనకారావు అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1200 మంది లబ్ధిదారులకు వివిధ రకాల సర్టిఫికెట్లను కౌన్సిలర్ సిరుసపల్లి నాని, ముస్లిం కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ ఉన్నీషాబేగం, వార్డు ఇన్‌చార్జి ఎన్.రామకృష్ణ అందజేశారు.

గొలుగొండ: మండలంలో లింగంపేట, గుండిపాల గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. నర్సీపట్నం మార్కెట్‌యార్డు చైర్మన్ చిటికెల భాస్కరనాయుడు, జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపీపీ గజ్జలపు మణికుమారి, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు లెక్కల సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు గ్రామాల్లో 1,480 మందికి వివిధ సర్టిఫికెట్లు అందజేశారు. వైస్ ఎంపీపీ బాబ్జి, సర్పంచ్‌లు తోకల సంతోష్, జాగురాము, అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి అండగా ఉండాలి

మాకవరపాలెం: ప్రజల చెంతకే సేవలు అందిస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా ఉండాలని ఎంపీపీ రుత్తల సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. మండలంలోని జి.కోడూరు, వజ్రగడ గ్రామాల్లో బుధవారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు రుత్తల శ్రీనివాస్, సచివాలయ మండల కన్వీనర్ చిటికెల రమణ, సర్పంచ్‌ల ఫోరం నియోజకవర్గ కన్వీనర్ బొడ్డు గోవిందరావు, వైఎస్సార్‌సీపీ యూత్ అధ్యక్షుడు పిల్లా శ్రీను, ఎంపీడీవో అరుణశ్రీ, తహసీల్దార్ ప్రసాద్, డీటీ శంకరరావు, ఈవోపీఆర్‌డి సీతామహాలక్ష్మి పాల్గొన్నారు.

నాతవరం: జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఉచితంగా సేవలు అందుతున్నాయని ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి అన్నారు. మండలంలో యం.బి. పట్నంలో తహసీల్దార్ ఎస్.ఎస్.వి.శ్రీనివాస్‌నాయుడు, నాతవరంలో ఎంపీడీవో హనుమంతరావు ఆధ్వర్యంలో బుధవారం సురక్ష గ్రామసభలు నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడ లేని విధంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని చెప్పారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. వైస్ ఎంపీపీ పైల సునీల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టరు అడిగర్ల నాయుడు, నాతవరం, యం.బి.పట్నం సర్పంచులు గొలగాని రాణి, కాళ్ల ఝాన్సీరాణి, ఉప సర్పంచ్ కరక అప్పలరాజు, ఎంపీటీసీ సభ్యులు పల్లి పార్వతి, డిప్యూటీ తహసీల్దార్ చైన్లు పాల్గొన్నారు.

మాడుగుల రూరల్: ఎం.కోడూరు సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష గ్రామ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొల్లవిల్లి సంజీవి రావు, తహసీల్దారు పి.వి.రత్నం తదితరులు పాల్గొని 660 మందికి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి గొల్లవిల్లి రాజేష్, ఎంపీటీసీ సభ్యుడు ముమ్మిన రమణబాబు, గ్రామశాఖ అధ్యక్షుడు పడాల అప్పలనాయుడు, ఉప సర్పంచ్ గెంజి రాజేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

రావికమతం: కన్నంపేట,కొమిర గ్రామ సచివాలయాల్లో జగనన్న సురక్ష గ్రామ సభలను బుధవారం నిర్వహించారు. కన్నంపేటలో 573 ,కొమిరలో 456 అర్జీలను పరిష్కరించి ధ్రువీకరణ పత్రాలందించారు. కన్నంపేటలో జరిగిన కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ దంట్ల వెంకట రమణ,సర్పంచ్ సత్యవతి,తహసీల్దార్ మహేశ్వరరావు పాల్గొన్నారు. కొమిరలో సర్పంచ్ గొర్లె రవికుమార్, తహసీల్దార్ మహేశ్వరరావు,ఎంపీడీవో వెంకన్నబాబు పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట: జగనన్న సురక్ష గ్రామ సభల్లో భాగంగా బుధవారం బుచ్చెయ్యపేట మండలంలో 1,442 మంది లబ్ధిదారులకు పలు రకాల సర్టిఫికెట్లను అధికారులు,నాయకులు అందజేశారు. తురకలపూడిలో 1,003 మందికి, గంటికొర్లాంలో 439 మందికి సర్టిఫికెట్లను జెడ్పీటీసీ దొండా రాంబాబు,ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి,తహసీల్దార్ వెంకటేశ్వరరావు,ఎంపీడీవో సువర్ణరాజు అందజేశారు. సర్పంచ్‌లు శరకాన గౌరమ్మ,యర్రంశెట్టి గోవింద,మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు, పీఏసీఎస్ పర్సన్‌ఇన్‌చార్జి భూషణం,మాజీ సర్పంచ్ గంట్ల అప్పలనాయుడు పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో...

రోలుగుంట: రోలుగుంటలో తహసీల్దార్ వరహాలు బృందం, కొవ్వూరులో ఎంపీడీవో కె.ప్రభాకరరావు బృందం గురువారం జగనన్న సురక్ష శిబిరాలు నిర్వహించనున్నాయి.

నేడు పొంగలిపాకలో గడప గడపకు మన ప్రభుత్వం

మాడుగుల రూరల్: మండలంలోని పొంగలిపాకలో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు తాళ్లపురెడ్డి వెంకటరాజారామ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలునాయుడు పాల్గొంటారని పేర్కొన్నారు.

డెంగ్యూ నివారణకు చర్యలు తీసుకోవాలి


చీడిగుమ్మలలో ర్యాలీ నిర్వహిస్తున్న వైద్యసిబ్బంది

గొలుగొండ: డెంగ్యూ వ్యాధి నివారణకు వైద్య సిబ్బంది చర్యలు తీసుకోవాలని, ప్రజలకు అవగాహన కల్పించాలని జెడ్పీటీసీ సుర్ల వెంకట గిరిబాబు తెలిపారు. చీడిగుమ్మల పీహెచ్‌సీ పరిధిలో బుధవారం ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి ధనంజయ్,మధుసూదన్, సిబ్బంది ప్రసాద్, ఈశ్వరరావు, జయకృష్ణ , ఎంపీటీసీ సభ్యుడు లెక్కల అప్పలనాయుడు పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీలు


కాటాలను పరిశీలిస్తున్న తూనికల శాఖ అధికారులు

నక్కపల్లి: మండలంలోని పలు గ్రామాల్లో షాపులు, దుకాణాలపై తూనికలు, కొలతల శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. బాటజంగాలపాలెం, నారపాడు, అమ్ములపాలెం, నల్లరేగులపాలెం గ్రామాల్లోని కిరాణా షాపులు, చికెన్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి 10 కేసులు నమోదు చేశారు.

నేడు హరిపాలెం మరిడిమాంబ పండగ

అచ్యుతాపురం(అనకాపల్లి) : అచ్యుతాపురం మండలంలోని హరిపాలెం గ్రామంలో ఈ నెల 13న మరిడిమాంబ పండగను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఆలయాన్ని సుందరంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలిరానున్నారు. సాయంత్రం గ్రామంలో సాంస్కృతిక ప్రదర్శనలను నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

గ్రామాల అభివృద్ధికి సీఎం కృషి

- గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ


పెదపూడిలో ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ

బుచ్చెయ్యపేట: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. బుచ్చెయ్యపేట మండల శివారు పంచాయతీ పెదపూడిలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. విప్ ధర్మశ్రీ ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నదీ లేనిదీ తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన విధానం బాగుందని, పథకాలన్నీ బాగానే అందుతున్నాయని పలువురు విప్ ధర్మశ్రీకి వివరించారు. జగనన్న కాలనీలో 20 మందికి ఇళ్ల స్థలాలు,ఇళ్లు మంజూరు చేయగా ఇళ్లు కట్టుకున్నామని ఇంజినీర్ అసిస్టెంట్ ఇళ్లు నిర్మించలేదని తప్పుగా రిపోర్టు ఇవ్వడం వల్ల పేమెంట్లు ఆగిపోయాయని తక్షణం ఇంటి పేమెంట్లు అందించాలని పలువురు విప్ ధర్మశ్రీని కోరారు. శివారు గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేయాలని,గ్రామంలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని కోరారు. ఫంగిడి రోడ్డు నుంచి ఎస్ఎల్ నగర్‌కు తారు రోడ్డు, సీతయ్యపేట హై స్కూల్ నుంచి రాజుపాలెంకు తారు రోడ్డు,పెదపూడిలో ఆంజనేయస్వామి గుడి నుంచి రామాలయం వరకు డ్రైనేజీ ఏర్పాటు,ఎస్సీ కాలనీలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాలు నిర్మాణం చేపడతామని విప్ ధర్మశ్రీ గ్రామస్తులకు హామీ ఇచ్చారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె అచ్చింనాయుడు,ఎంపీపీ దాకవరపు నాగేశ్వరిదేవి,వైస్ ఎంపీపీ గొంపా చినబాబు,సర్పంచ్ గోకివాడ వరకృష్ణ,ఎంపీటీసీ గోకివాడ రాము,పలు గ్రామాల సర్పంచ్‌లు గొలజాన శ్రీను,ఇందలి కోటేశ్వరరావు,అమ్మునాయుడు, మండల సచివాలయ కన్వీనర్ కోరుకొండ అప్పలనాయుడు,మాజీ ఎంపీటీసీ వెంకటపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

160 మందికి వైద్య పరీక్షలు


కేజే పురం హైస్కూలులో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి లీలాప్రసాద్

మాడుగుల రూరల్: కేజే పురం సచివాలయంలో ఫ్యామిలీ ఫిజీషియన్ నిర్వహించి, 160 మందికి వైద్య పరీక్షలు జరిపారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూలులో 291 మంది విద్యార్థినీవిద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. వీరిలో 11 మందికి కండ్ల కలక ఉన్నట్లు గుర్తించారు. పాటించవలసిన జాగ్రత్తలపై వైద్యాధికారి లీలాప్రసాద్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం వి.దాసు, ఆరోగ్య పర్యవేక్షకులు పుష్పకాంతం, సహాయకులు పి. శంకరరావు, ఎంఎల్‌హెచ్‌పీ లత తదితరులు పాల్గొన్నారు.

కింతాడలో

కె.కోటపాడు: మండలంలోని కింతాడలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. చౌడువాడ పీహెచ్‌సీ వైద్యాధికారి నిర్మల 137 మందికి వైద్య పరీక్షలు జరిపి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులకు ఆరోగ్య తనిఖీలతో పాటు ఆరోగ్య సూచనలను చేశారు. హెల్త్ సూపర్‌వైజర్ బి.రాము, ఏఎస్ఎం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కె.వల్లాపురంలో..

మాడుగుల రూరల్: కింతలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి కె.వల్లాపురంలో బుధవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. వైద్యాధికారి నాగదివ్య 80 మందిని పరీక్షించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

పచ్చిమేతతో అధిక పాల దిగుబడి

కశింకోట:పాడి పశువులకు పచ్చి గడ్డి మేత వేయడం వల్ల అధిక పాల దిగుబడి సాధించవచ్చని నరసింగబిల్లి పశువైద్యాధికారి చైతన్యమణి తెలిపారు. మండలంలోని నరసింగబిల్లిలో జగనన్న పాలవెల్లువ గ్రామాలైన అమీన్‌సాహెబ్‌పేట, నరసాపురంలలో పశు గ్రాస వారోత్సవాల్లో భాగంగా పాడి రైతులతో బుధవారం సమావేశం నిర్వహించి, క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాల ఉత్పత్తికి పచ్చి గడ్డి మేత ఆధారమన్నారు. పాల ఉత్పత్తిని పెంపొందించడానికి నాణ్యమైన పశు గ్రాసాన్ని సాగు చేసుకోవాలని సూచించారు. పాడి రైతులు తప్పనిసరిగా మేలుజాతి పచ్చిగడ్డి, కాయగడ్డితో పాటు, పప్పు జాతి గడ్డిని కూడా పెంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా రైతులకు గడ్డి విత్తనాలను అందించారు.

సంతోషిమాత ఆలయంలో 18న బహిరంగ వేలం

అనకాపల్లిటౌన్:గవరపాలెం సంతోషిమాత అమ్మవారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన చీరలు, రవికెలు, కొబ్బరి ముక్కల సేకరణ హక్కులకు ఈ నెల 18న టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహించనున్నట్టు ఆలయ ఈవో కె.ఆదినారాయణ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. వేలంలో దక్కించుకున్నవారికి చీరలు, రవికెల హక్కులు ఆగస్టు 1 నుంచి వచ్చే ఏడాది జూలై 31 వరకూ, కొబ్బరి ముక్కలకు ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 15 వరకు సేకరించుకునే అధికారం ఉంటుందన్నారు. ఆలయ ఆవరణలో జరిగే వేలంలో పాల్గొనే ఆసక్తి ఉన్నవారు ఒక్కోదానికి రూ.5 వేలు చొప్పున ప్రథమ ధరావతు చెల్లించాలన్నారు. పాట ముగిసిన వెంటనే హెచ్చుపాటదారు పాట మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుందన్నారు.

రైతులకు రాయితీపై విత్తనాల పంపిణీ


రైతులకు విత్తనాలు అందజేస్తున్న అరబుపాలెం ఎంపీటీసీ బుజ్జి

మునగపాక : రైతు పక్షపాతిగా సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి సేవలందిస్తున్నారని అరబుపాలెం ఎంపీటీసీ బొడ్డేడ బుజ్జి పేర్కొన్నారు. అరబుపాలెం ఆర్‌బీకే ద్వారా రైతులకు రాయితీపై బుధవారం విత్తనాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజన్‌లో రైతులకు అవసరమయ్యే విత్తనాలు అందజేస్తున్నామన్నారు. వీఏఏ సత్య రవిరాజ్, రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు అభినందన

కశింకోట : స్థానిక ఆర్ఈసీఎస్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు ఈ ఏడాది జూన్‌లో నిర్వహించిన సెమిస్టర్ పరీక్షల్లో అద్భుత ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ శివ బుధవారం తెలిపారు. మొదటి ఏడాది ఈసీఈ బ్రాంచ్‌లో పి.తులసి 95.8 శాతం మార్కులు, ఈఈఈ బ్రాంచిలో కె.మురళి 90.6 శాతం, మెకానికల్ ఇంజినీరింగ్‌లో జి.యోగినాగేంద్ర 85.8 శాతం, సివిల్ ఇంజినీరింగ్‌లో టి.రోహిత్ 85.1 శాతం మార్కులతో మొదటి స్థానంలో నిలిచారన్నారు. 4 సెమిస్టర్లలో ఈసీఈలో బి.వందన 95.9 శాతం, ఈఈఈలో డి.హేమంత్ 93.9 శాతం, సివిల్‌లో టి.కావ్య 91.8 శాతం, మెకానికల్‌లో ఎస్.మోహన్ 87.6 శాతం మార్కులతో ముందంజలో ఉన్నట్టు పేర్కొన్నారు. 5వ సెమిస్టర్లో ఈసీఈలో ఎం.నాగతేజేశ్వరి 95.7 శాతం, ఈఈఈలో ఎం.ఝాన్సీ 93.9 శాతం, మెకానికల్‌లో శ్రీదేవి అర్జున్ 92.7 శాతం, సివిల్‌లో పి.రమ్య నాగేశ్వరి 88.5 శాతంతో ప్రథమ స్థానం పొందారన్నారు. టెక్నికల్ ఎడ్యుకేషన్ వారు నిర్వహించిన ఈసెట్‌లో మెకానిక్ బ్రాంచ్‌లో ఎస్.హరీష్ 49వ ర్యాంకు, పి.సాయికుమార్ 72వ ర్యాంకు, ఎలక్ట్రానిక్స్‌లో ఎం.శ్రీనివాస్ 137, జి.సందీప్ 141 ర్యాంకు సాధించినట్టు తెలిపారు. వీరిని కళాశాలలో జరిగిన కార్యక్రమంలో అభినందించి జ్ఞాపికలను అందించారు. కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు గణేష్, రమణకుమార్, శివరాం, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్


లబ్ధిదారులకు సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం: పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ అన్నారు. మున్సిపాలిటీ 3వ వార్డులో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. ఎమ్మెల్యేకు వార్డు నాయకులు, ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల మంజూరుకు అవసరమైన నిధులు మంజూరు చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న నవరత్నాలు పథకాలతో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని, ఏ ఇంటికి వెళ్లినా అపూర్వ ఆదరణ లభిస్తోందని తెలిపారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలు తమకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికెట్లు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, వార్డు కౌన్సిలర్ చెక్కా బాలమ్మ, మాజీ కౌన్సిలర్ మామిడి అరుణ, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు ఏకా శివ, మాజీ వైస్‌చైర్మన్ గొలుసు నర్సింహమూర్తి, ముస్లిం కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ షేక్ ఉన్నీషా బేగం, కౌన్సిలర్ వీర మాచినేని జగదీశ్వరి, టౌన్ పార్టీ అధ్యక్షురాలు బయపురెడ్డి గణమ్మ, దుర్గామలేశ్వరి స్వామి, నూకాలమ్మ దేవస్థానాల చైర్మన్లు చెరుకూరి సత్యనారాయణ, ధనిమిరెడ్డి నాగు, ఏఎంసీ వైస్‌చైర్మన్ మళ్ల గణేష్,శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్ అర్జున్, వైఎస్సార్‌సీపీ వార్డు నాయకులు మామిడి శ్రీను, మర్రా నాగరాజు తదితర్లు పాల్గొన్నారు.

నాడు-నేడులో 25 పాఠశాలల్లో అభివృద్ధి పనులు


విద్యార్థులతో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి లక్ష్మి

నాతవరం: ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులకు బోధన జరగాలని మండల ప్రత్యేకాధికారి జి.వి.లక్ష్మి అన్నారు.మండలంలో యం.బి.పట్నం పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులను ఆమె పరిశీలించి, సిబ్బందికి సూచనలు చేశారు. తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు. జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీపై ఆరా తీశారు. పాఠశాలలో ప్రధాన సమస్యలు, మౌలిక సదుపాయాలపై చర్చించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో 25 పాఠశాలల్లో నాడు-నేడు రెండవ విడతలో రూ. 12.70 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. విద్యా బోధన విషయంలో ఉపాధ్యాయులు నిబంధనలు పాటించాలన్నారు.ఈకార్యక్రమంలో తహసీల్దార్ ఎస్.ఎస్.వి.శ్రీనివాసనాయుడు, సర్పంచ్ కాళ్ల ఝాన్సీరాణి, వైఎస్సార్‌సీపీ నాయకులు పల్లి రాము పాల్గొన్నారు.